01ATP24F_01ATP24F.qxd 24-01-2024 PM 11:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 25 జనవరి 2024 పేజీలు : 04

ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీ రామ రక్ష

- తరతరాలు గుర్తుండే అభివృద్ధి సాధించాం - చిన్నపాటి విభేదాలే.. కలిసి సరిదిద్దుకుంటాం - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:
అన్నివర్గాల నిరుపేదల కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ రైతు విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్ర 6వ రోజున 100 కిలోమీటర్లు పూర్తి చేసుకొని పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందుకున్న అర్హులైన నిరుపేదల ఆశీస్సులే పార్టీ విజయానికి దోహదపడుతాయన్నా రు. తరతరాలు ఈ ప్రాంత వాసులు గుర్తుంచుకునే విధంగా పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నడియాడిన పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా చేసుకొని శ్రీ సత్యసాయి జిల్లాగా ఏర్పాటు చేయడం, నియోజకవర్గంలోని 193 చెరువులను శాశ్వతంగా జలకళతో కళకళాడేలా మార్చేందుకు 3 టీఎంసీల నీటితో 864 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం అన్ని అనుమతులను మంజూరు చేయడం, మూడు జాతీయ రహదారులైన ఎన్‌హెచ్342, 617జి, గ్రీన్‌ఫీల్డ్ హైవే వంటి జాతీయ రహదారులతో ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు రాబోతోందన్నారు. శ్రీధర్ రెడ్డి అంటే ఓ నమ్మకమని ఈ ప్రాంత వాసులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఖచ్చితంగా ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి తీరుతానన్నారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి వైఎస్ఆర్‌సిపిని ఆదరించాలని కోరారు. నీరులేక కరువు కాటకాలతో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి హంద్రనీవా జలాలను అందించి పచ్చటి పంట పొలాలతో కళకళలాడే విధంగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యా యన్నారు. పారిశ్రామికీకరణలో కొంత వెనుకబడిన మాట వాస్తవమని, రహదారులు అభివృద్ధి చెందితేనే పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తారన్నారు. ప్రస్తుతం మూడు జాతీయ రహదారులు ఈ నియోజకవర్గం మీదుగా వెళతుండటం రాబోయే రోజుల్లో పరిశ్రమల పరంగా అభివృద్ధి చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారన్నారు. 14 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉంటూ ఈ రాయలసీమ జిల్లాలకు చేసింది శూన్యమన్నారు. పల్లె రఘునాథరెడ్డి జిమ్మిక్కుల రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. మా పార్టీలో అసమ్మతి నేతలు అన్నదమ్ములని కుటుంబ సభ్యుల మధ్య సర్వ సాధారణంగా చిన్నపాటి విభేదాలు తలెత్తడం పరిపాటి అని వాటని అందరితో కలిసి చర్చించుకుని సరిదిద్దుకుంటా మన్నారు. ఐక మత్యంగా అందరూ పార్టీ విజయానికి తోడ్పడే విధంగా తాను ముందుంటానన్నారు. ప్రస్తుతం చేపట్టిన పాదయాత్రకు గ్రామీణ ప్రాంతాల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి విజయదుందుభి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, అగ్రిబోర్డు అడ్వైజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మాధవరెడ్డి, నారాయణ రెడ్డి, కడపరాజ, మాధవప్పలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

పరిటాల రవి ఒక వ్యక్తి కాదు.. ఆయన ఒక శక్తి

పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

- భూమి ఉన్నంత వరకు పరిటాల రవిని మర్చిపోరు.. పరిటాల సునీత
- విమర్శలు, నీచపు పాటలతో ఆయన స్థాయిని తగ్గించలేరు
- పరిటాల రవి స్ఫూర్తి, ఆత్మనే మమ్మల్ని నడిపిస్తోంది.. పరిటాల శ్రీరామ్
- భారీ స్థాయిలో పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి
- జనసంద్రంగా మారిన వెంకటాపురం
- ప్రముఖుల రాక.. వేలాది మందికి అన్నదానం

రామగిరి, జనవరి 24 ప్రభాతవార్త
మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర ఒక గొప్ప వ్యక్తి మాత్రమే కాదని.. ఆయన ఒక శక్తి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ, లండన్ వంటి ప్రాంతాల్లో పరిటాల రవి 19 వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. వెంకటాపురంలో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, టిడిపి కార్యకర్తల నడుమ రవికి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా పరిటాల సునీత, శ్రీరామ్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద ఘన నివాళులు అర్పించారు. కాసేపు అక్కడే కూర్చుని, రవితో గడిపి క్షణాల గురించి స్మరించుకుని ఉద్యోగానికి గురయ్యారు. అనంతరం జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని సునీత, శ్రీరామ్ ఇతర కుటుంబ సభ్యులు ప్రారంభించారు. రవికి నివాళులు అర్పించిన వారిలో అనంత, సత్యసాయి జిల్లాల తేదేపా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కురుబ సవిత, నర్సానాయుడు, కేశవరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

పరిటాల రవి పేరు ఎప్పటికీ నిలిచే ఉంటుంది : పరిటాల సునీత
పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ.. రవి చనిపోయి 19 ఏళ్లు అయిందంటే నమ్మబుద్ధి కావడం లేదన్నారు. ఆయన చేసిన కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఎంతో మంది పుడుతారు.. చనిపోతారని.. కానీ చిత్ర కొంత మందిని మాత్రమే గు ర్తు పెట్టుకుంటుందన్నారు. అందులో ఎన్టీఆర్, పరిటాల రవి పేర్లు భూమి ఉన్నంత వరకు ఉంటాయన్నారు. ఆయన ఆశయాన్ని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మిగతా 4లో...

ధర్మవరం నుంచి పోటీ చేస్తా

- లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందుతా.. - ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో
వచ్చే ఎన్నికల్లో ధర్మవరం స్థానం నుంచి పోటీ చేస్తా.. లక్ష మెజార్టీతో గెలుస్తానను ఏ పార్టీ నుంచి అన్నది వెయిట్ అండ్ సీ అంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం టిడిపి టికెట్టుకు ఇటు పరిటాల శ్రీరామ్, అటు గోనుగుంట్ల సూర్యనారాయణ ఎవరికి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుధవారం రోజు గోనుగుట్ల సూర్యనారాయణ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో సూపరింటెండెంట్ ఓబుల్‌రెడ్డిని కలిసి ధర్మవరం పట్టణంలో అధ్వాన్న రహదారులపై ఆయన మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సీ దృష్టికి తీసుకెళ్లారు. మీరు రోడ్లను మరమ్మత్తులు చేయిస్తారా లేక మేమే సొంతంగా మరమ్మత్తులు చేసుకోవాలా అని ఆయన ఎస్సీని ప్రశ్నించారు. వెంటనే అధ్వానపు రహదారులకు మరమ్మత్తులు చయోలని మాజీ ఎమ్మెల్యేప్రత్యక్షంగా అధికారులను కోరారు. ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి అక్రమాలు ఎక్కువ అయ్యాయని, చెరువును కబ్జా చేశారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. చెరువను కబ్జా చేసిన గెస్ట్ హౌస్ కట్టించారని అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, తాము అధికారంలోకి వచ్చి వాటన్నింటికీ చెక్ పెడతామని ఆయన అన్నారు.

ఓటు అడిగే హక్కు మనకు మాత్రమే ఉంది

- ప్రజల కష్టాల్లో మనమే ఉన్నాం.. - అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం..
- మరోమారు వైసీపీ జెండాను ఎగురవేద్దాం - వైసీపీ శ్రేణులకు ఎమ్మెల్యే అనంత పిలుపు

అనంతపురం సిటీ, జనవరి 24 ప్రభాతవార్త
వైసీపీ పాలనలో మనంచేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో మరోమారు వైసీపీ జెండాను ఎగురవేద్దామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఒకప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమం నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసేందుకు నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ మాలగుండ్ల శంకర్‌నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. నగర ప్రజలకష్టాలు, కరోనా విపత్తు, వరదల సమయంలో వైసీపీ శ్రేణులంతా ప్రజల వెంటనే ఉన్నారన్నారు. అంతేకాకుండా గతంలో ఎ న్నడూ జరగని రీతిలో అనంతపురం నగరంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి చేపట్టామన్నారు. దీంతోపాటు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. మనం చేసిన అభివృద్ధి ఎనం అందించిన సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్తే ఓటు అడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉందన్నారు. అతేకాకుండా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో 56 బనెలల్లో జరిగిన మంచిని వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్దామన్నారు. ముఖ్యమంత్రి మరోమారు కొనసాగితేనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అభివృద్ధి పాలన కొనసాగుతుందని ప్రజలకు వివరిద్దామన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికీ వెళ్లి వైసీపీ అధికారంలోకి వస్తే మనం మంచి చేస్తాం. ప్రజలకు ప్రతి కార్యకర్త వివరించారని

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

మన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన నమ్మకాన్ని గౌరవాన్ని నిలబెట్టారన్నారు. వైసీపీ పాలనలో ప్రజలకు మేలు చేసి ప్రజా మన్ననలు పొందుతుంటే రానున్న ఎన్నికల్లో తమకు మనుగడ లేదన్న భయంతో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై జరుగుతున్న కుట్రలను సమర్థవతంగా తిప్పికొడతామని పిలుపునిచ్చారు. మనలో ఉన్న అంతర్గత వివాదాలను కూడా పక్కన పెట్టి పార్టీ శ్రేణుల కోసం గెలుపుకోసం కృషి చేసి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మిగతా 4లో...

రైతులకు పంటరుణాలు విరివిగా అందించండి

మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన సంబంధిత శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా,జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:
రైతులకు వ్యవసాయ పంట రుణాలను విరివిగా అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు బ్యాంకర్లకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలునందు డిఆర్ఓ కొండయ్య, సిఇఓ రాంప్రసాద్, ఎడిసిసి సురేఖ రాణి, ఎల్‌డిఎం రమణకుమార్ తదితరులతో కలసి ప్రత్యేక ఎస్ఎల్‌బిసి, డిసిసి సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు ఆర్థిక సాయం అందించేందుకు స్కేల్ ఫైనాన్స్ నిర్ధారణపై జిల్లా కమిటీ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వానికినివేదిక పంపించడంపై ఈ సమీక్షి జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2024-25 సంవత్సరంకు సంబంధించి వరిపంటకు ఎకరాకు రూ.47 వేల క్రాప్‌లోన్ మంజూరు చేయాలని, రాగికి రూ.22,000, వేరుశనగకు రూ.36000, అరటికి రూ.1,25,000, రెండవ రకంకు రూ.70,000, బొప్పాయికి రూ.80,000, ఆలుగడ్డకు రూ.50 వేలు, ఉల్లిగడ్డకు రూ.46 వేలు, టమోటాకు రూ.80 నుండి లక్ష రూపాయల చొప్పున రుణం మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. బ్యాంకుర్లు నిర్ధేశిత రుణాలను రైతులకు అందించి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాల్లో మామిడి ప్రధాన పంటగా ఉందని, ఇప్పటికే రానున్న మామిడి సీజన్‌కు సంబంధించి ఉద్యాన వన శాఖ అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహించారని, మంచి ఉత్పత్తులు సాధించి తద్వారా ఎగమతులు చేసి మంచి ధరలు పొందేలా చూస్తున్నారన్నారు. ఇప్పటికే మార్కెటింగ్ సౌకర్యం కలి ప్పించడం జరిగిందని, దీనిని మరింత విస్తృత పరిచేలా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాదికారి సుబ్బారావు, ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ జెఏడి శుభదాస్, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోండి
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్‌పి.అరుణ్‌బాబు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు రవాణ, పోలీస్, మెడికల్, మున్సిపల్, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఎన్‌హెచ్ రోడ్లు అధికారులతో జిల్లాస్థాయిసేఫ్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి గ్రామాలు, మండలాల వారీగా భద్రతాలోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఎన్‌హెచ్ 44 నందు 10 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, పార్వతిదేవిపల్లి, ఎన్ఎస్‌గేట్, సికెపల్లి ఎంట్రెన్స్, కోన, అమ్మవారిపల్లి, పెనుకొండ, ఎంట్రెన్స్, పాలసముద్రం, కొండూరు తోపు, టెక్స్ఫోర్డ్ టెక్స్‌టైల్స్ లైన్, కొడికొండ చెక్‌పోస్టులపై వారంవారంప్రత్యేక సమీక్షలు నిర్వహించాలన్నారు. కేంద్రప్రభుత్వ ప్రకటించిన గుడ్ సమారిటన్ స్కీం క్రింద రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డవారిని సకాలంలో ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.5 వేల నగదు ప్రోత్సాహకాలు అందించాలని, ఆసుపత్రులలో ప్రమాద బాధితుల వివరాలు కేంద్ర ప్రభుత్వంఎన్ఐసి వరి ఐఆర్ఎడి యాప్‌లో నమోదు చేయడం ద్వారా జాతీయ స్థాయి వరకు ఈ వివరాలు అందుబాటులో ఖచ్చితత్వంతో ఉంటాయన్నారు. జాతీయ రహదారుల్లో పార్కింగ్, ఎలాంటి అనుమతులు లేకుండా రహదారుల్లో ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లు గుర్తించడంతోపాటు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఎంవిఐలు వరప్రసాద్, శివశంకర్, ఆర్‌టిసి జనరల్‌మేనేజర్ మధు, ఎస్‌సిఆర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం
ఈ నెల 25వ తేది గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన ఓటు హక్కుపై, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహనకల్పించే విధంగా ఎన్నికలకమీషన్ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పుట్టపర్తిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాల నందు గురువారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని అధికారులు,ప్రజలు పెద్ద ఎత్తు పాల్గొని విజయవంతంచేయాలనికోరారు,

ఈ నెల 27వ తేదిన ఉరవకొండకు చంద్రబాబు

- రా..కదిలిరా..పేరుతో బహిరంగ సభ - సభను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా నేతలకు పిలుపు

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా నేతలు

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో
రా కదలిరా అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈ నెల 27వ తేదిన ఉరవకొండలో కనీవిని ఎరుగని రీతిలోభారీ బహిరంగ సభ నిర్వహించాలని అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ నిర్ణయించింది. ఈసభకు అనంతపురం పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని టిడిపి జిల్లా నేతలు పిలుపునిచ్చారు. అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం అనంతపురం పార్లమెంట్ టిడిపి సమన్వయకమిటీ సమావేశం తర్వాత సమావేశం వివరాలను తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మ ంత్రికాలవ శ్రీనివాసులు విలేకరులకు వివరించారు. 27వ తేదిన ఉరవకొండకు టిడిపి అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిగతా 4లో...

అంకాలమ్మ, కుంటెమ్మ జాతర మహోత్సవం

- ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్‌నేత పిజెఆర్

పెరుమాళ్ల జీవానందరెడ్డికి స్వాగతంపలుకుతున్న దృశ్యం

రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో
పామిడి మండలం కొండూరు రోడ్డులో ఉన్నటువంటి శ్రీ శ్రీ అంకాలమ్మ, శ్రీ కుంటెమ్మ దేవాలయంలో జాతర మహోత్సవ కార్యక్రమానికి బుధవారం స్థానిక టిడిపి సీనియర్ నేత పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి వారి సతీమణి వ్యాలీ గ్రీన్ అధినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదట స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాతి దూలపు పోటీ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జ్ఞాపికా, చిత్రపటాన్ని అందజేశారు. పెరుమాళ్ల జీవానందరెడ్డిని వారి సతీమణిని సన్మానించారు. అనంతరం పిజెఆర్ రాతి దూలం ఎద్దుల తాడును పట్టుకోగానే అక్కడ ఉన్న ప్రజలు విజిల్లు వేస్తూ చప్పట్లు కొడుతూ కేరింతలు పెడుతూ 15 నిమిషాలు ధ్వని శబ్దంతో ప్రజలు వారిఉత్సాహం చూపించారు. జీవానందరెడ్డి రాకతో పండగ వాతావరణం నెలకొంది. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇక్కడ జాతర నిర్వహించడంఇక్కడికి చుట్టు పక్కల గ్రామాలు రైతన్నలు మహిళలు యువత పిల్లలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున రావడం ఈ కార్యక్రమంలో నేను పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది అనానరు. తరతరాలుగా తెలుగు సాంస్కృతి పరంగా ఎద్దుల రాతి దూల పందాలు జరగడం ప్రజలలో చైతన్యం పెంచడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న పిజెఆర్

02ATP27_02ATP27.qxd 24-01-2024 PM 10:34 Page 1

ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఉన్నంక్యాంపు కార ఆయలయంలో ప్రజల గుండెల్లో అస్త మించని రవిగా కొలువు దీరిన పరిటాల రవీంద్ర 19వ జయంతి వేడుక లను ఘనంగానిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, చౌళం మల్లికార్జున, టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, టిడిపి నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డి పోటీలను ప్రారంభించిన మెట్టు....

రాయదుర్గం, జనవరి 24 ప్రభాతవార్త:

విద్యార్థులతో కలిసి కబడ్డి ఆడుతున్న మెట్టు గోవిందరెడ్డి

పట్టణంలోని జూని యర్ కళాశాల ఆవర ణంలో బుధవారం ఆడుద్దాం ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా కబడ్డి పోటీలను వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు జ్యోతి వెలిగించి పోటీలను లాంచనంగా ప్రారంభించిన మెట్టు విద్యార్థులతో కలిసి కొద్దిసేపు కబడ్డి ఆడటం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో చైతన్యం తెచ్చి వివిధ క్రీడాపోటీల్లో విద్యార్థులను జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయికి ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా క్రీడాపోటీలను ఆమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకొని అందులో ప్రతిభ కనబరిచి తమ ప్రాంతానికి పేరు తీసుకువచ్చేలా కృషిచేయాలని కోరారు. నిరుపేద విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో ఉపక్రమిస్తాయని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పలువురు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బాలికా దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

ప్రపంచ బాలికా దినోత్సవం స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులుచల్లా రాజశేఖర్ చౌదరి, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి ఆధ్వర్యంలో జరిగిన బాలికా దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరికి సెలిన చౌదరికి ఇద్దరు ఆడపిల్లలు కాబట్టి ఘనంగా కేక్ కత్తిరించారు. ఈసందర్భంగా చల్లా కిషోర్ ప్రసంగిస్తూ ఆడపిల్లలను బ్రతుకనిద్దాం, ఆడ పిల్లలను చదవనిద్దాం, ఆడవారు అబల కాదు సభల అని మగవారికి ధీటుగా అన్ని రంగాల్లో రానిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మల్లికార్జునబాబు, కరణం, మాజీ మంత్రి లక్ష్మిదేవి కోడలు చందన శివాజీ, జెర్నలిస్టు లింగప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, ఆంగ్ల అధ్యాపకులు జి.మల్లికార్జున, గాయకుడు రామాంజినేయులు ఓబులరాజు, రోజ్లీ రాజేష్, వినయ, ప్రవల్లిక, నవీన్ నిశ్చల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి రంగయ్య చొరవతో నీటి విడుదల

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

ఎంపి తలారి రంగయ్య చొరవతో శ్రీరామిరెడ్డి నీటిని బుధవారం విడుదల చేశారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడు తూ.. ప్రజలకు అందు బాటులో ఉంటూ నీటిని అందించామని, వారికి ఉన్నసమస్య మొదటిగా నీటిసమస్య అనిదానిని పరిష్కరించామన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను తిలకించిన ఎంపి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో కళ్యా ణదుర్గం నియోజ కవర్గం స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగాఎంపి తలారి రంగయ్య క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. పోటీలను తిలకించారు.

ఆటో ఢీకొని యువకుడు మృతి....

మృతి చెందిన అజయ్...

రాయదుర్గం, జనవరి 24 ప్రభాతవార్త:

పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న గంగమ్మబావి వద్ద ఆటో ఢీ కొని అజయ్(38) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అజయ్ రోడ్డులో వెళుతుండగా వెనుక వైపు నుండి అతి వేగంగా వస్తున్న ఆటో ఢీ కొనడంతో క్రిందకు పడి అక్కడేకుప్పకూలీ పోయాడన్నారు. వెంటనే స్థానికులు గమనించి హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు టైలర్ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడన్నారు. మృతునికి భార్యతోపాటు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తెదేపా కార్యకర్త మృతి...

బొమ్మనహాళ్, జనవరి 24 ప్రభాతవార్త:

నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు...

మండల కేంద్రానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త గోవింద(63) అనారోగ్యంతో బాధపడు తూ బుధవారం స్వర్గీయు లైనట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. ఆయన మృతి విషయం తెలుసు కున్న తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగు రైతు విభాగ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, నాయకులు పయ్యావుల అనిల్ గోవింద బౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆ కుటుంబానికి ఫోన్లో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మాలగుండ్లను కలిసిన వైకాపా నాయకులు..

డి.హీరేహాళ్, జనవరి 24 ప్రభాతవార్త:

ముఖ్యనాయకులను కలిసిన మండల కన్వీనర్ వన్నూరుస్వామి తదితరులు.

అనంతపురం పార్ల మెంట్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమ న్వయ కర్తగా నియ మితులైన మాలగుండ్ల శంకర నారాయణను వైకాపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, పలువురు సర్పంచు లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అనంత పార్లమెంటు సమన్వకర్త కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం గ్రామంలో ఈ నెల 31వ తేదీన సుగ్గమ్మ అమ్మవారి ఊరుదేవర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి రావాలని ఎం.వన్నూరుస్వామి పలు ముఖ్యనాయకులను ఆహ్వానించారు. అనంతపురం పట్టణం నందు పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య, అర్బన్ శాసన సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, ఏపిఐఐసి ఛైర్మెన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని కలిసి ఊరుదేవర ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, కల్యం నాగరాజు, ఎంపిటిసి సభ్యులు కల్యం సురేష్, పాటిల్ సందీప్, తొండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మెట్టు విస్తృత ప్రచారం...

రాయదుర్గం, జనవరి 24 ప్రభాతవార్త:

వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

పట్టణంలోని 30,31వార్డుల్లో వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త, ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ప్రతిరోజు మార్నింగ్ వాక్‌లో భాగంగా మెట్టు పట్టణంలోని కొన్ని వార్డుల్లో కలియతిరుగుతూ ఓటర్లు, టిబంకుల వద్ద ప్రజలను కలుసు కొని వారితోపాటు టి తాగుతూ ఆత్మీయంగా ఫలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొంటున్నారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని వారిని కోరుకుంటున్నారు. అలాగే వార్డుల్లోని కొన్ని ఇళ్లవద్దకు వెళ్లి వారిని ఫలకరిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న నవరత్నాల పథకాలను వివరిస్తూ వైసిపిని ఎన్నికల్లో గెలిపిస్తే మరిన్ని కొత్త కొత్త సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు జగన్ ప్రయత్నిస్తాడని పేర్కొన్నారు. అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తూ నిరుపేదల పక్షపాతిగా పరిపాలన సాగిస్తున్న జగన్‌ను ప్రతిఒక్కరు ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట మార్కెట్‌మార్డు వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్‌యాదవ్, పొరాళ్ల శివ, శీన, షబ్బీర్, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత జాతరలో పాల్గొన్న బండి

రాయదుర్గం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:

వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్యక్షులు సన్మానిస్తున్న దృశ్యం..

గ్రామ దేవత కొల్లాపుర మ్మ, గురుదేవుల జాతరలో రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. బుధవారం రాయదుర్గం మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామంలో జరిగిన గ్రామ దేవత కొల్లాపురమ్మ ఊరుదేవర కార్యక్రమంలో ఆ సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆ గ్రామ బండి సైన్యం యువకులు పాలయ్య, బోయపాటి ప్రకాష్, వంశీ, ప్రవీణ్, పవన్, ఈశ్వర్‌ల ఆహ్వానం మేరకు అమ్మవారి పూజలో పాల్గొని కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, మిత్రులు రాయదుర్గం సబ్‌రిజిస్టర్ శ్రీనివాసులు, న్యాయవాది రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, భీమరాజులు, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాదీనం...

బొమ్మనహాళ్, జనవరి 24 ప్రభాతవార్త:

పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు

ఆంధ్ర సరిహద్దున ప్రాంతమైన కర్ణాట క నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ మహిళను బుధవారం అరెస్టుచేసి ఆమె వద్ద నుండి 90(90ఎంఎల్) టెట్రా ప్యాకేట్లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై ఆంజినేయులు తెలిపారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌కి చెందిన పింజారి వన్నూరమ్మ అనే మహిళ కర్ణాటక నుండి ఆక్రమంగా మద్యం ప్యాకెట్లను తెచ్చి అమ్ముతుండగా గ్రామంలో అరెస్టుచేసి ఆమె వద్ద నుండి మద్యం ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆడపిల్లలను సంరక్షించుకోవడం మనబాధ్యత

-బాలిక దినోత్సవంలో సిడిపిఒ రెడ్డి రమణమ్మ

లేపాక్షి, జనవరి 24 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ రెడ్డి రమణమ్మ

నేటి సమా జంలో రోజురో జుకు ఆడపిల్ల ల సంతతి తగ్గిపో తోందని ఆడపి ల్లలను సంరక్షిం చుకోవడ మే ప్రతి తల్లిదండ్రుల బాధ్యతని సిడిపిఒ రెడ్డి రమణమ్మ పేర్కొ న్నారు. బుధ వారం మండలం లోని సిరివరం ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని అంగన్‌వాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిడిపిఒ మాట్లాడు తూ ఆడపిల్లల సంతతిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యతన్నారు. బాల్యవివాహాలు తరుచూజరుగుతున్నాయని వాటినినివారించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. బేటి బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని ఉద్యం రూపంగా తీసుకెళ్లాల్సినబాధ్యత మనపై వుందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎవరైనా తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేయదలిస్తే వెంటనే సమీపంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, అంగన్‌వాడి కార్యకర్తలు పద్మావతి, గంగ రత్నమ్మ, శివమ్మ, మీనాక్షి, పద్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వరం ఆడుదాం ఆంధ్ర

-జాయింట్ కలెక్టర్

హిందూపురం, జనవరి 24 ప్రభాతవార్త

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెసి

విద్యార్థి దశలో నే క్రీడా నైపుణ్యా న్ని వెలికి తీసేం దుకు రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విద్యార్థులకు ఒక వరం లాంటిదని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో జరుగుతున్న ఆటల పోటీలను తిలకించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థ ల్లో చదువుతున్న క్రీడాకారులను ఈ సందర ర్భంగా పరిచయం చేసుకుంటూ వారిని అభినందించారు. నియోజకవర్గస్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్, పిడి లోకనాథ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో జెసి సమావేశం : స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని కమీషనర్ చాంబర్‌లో ఓటర్ల జాబితా అంశంపై రాజకీయపార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, ఒకే ఓటరు రెండు, మూడు చోట్ల వుండడాన్ని గుర్తించడం తదితర అంశాలపై మాట్లాడారు. ఇప్పటికే దాదాపు ఓటర్ల జాబితా ఖరారు అయిందని కొత్తగా ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకునేందుకు వస్తే వారి వివరాలను కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలని ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ ముందు ఆదేశాలు రాగానే వారి పేర్లు కూడా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

కురుబ దీపిక హామితో సమ్మె విరమిస్తున్నాం

-పట్టు రైతులు, రీలర్లు

హిందూపురం, జనవరి 24 ప్రభాతవార్త

సెరికల్చర్ అధికారితో రైతు సంఘం నాయకులు

ప్రభుత్వం నుండి రావాల్సిన ఇన్సెంటివ్ బకాయిల కోసం వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టు రైతులు, రీలర్లు చేస్తున్న సమ్మెను బుధవారం విరమించారు. స్థానిక పట్టుగూళ్ల మార్కెట్‌లో బుధవారం సాయంత్రం సెరికల్చర్ అధికారి కార్యాలయంలో వారంతా సమావేశమై ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. వైసిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక తమ సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం తమ దీక్ష శిబిరాన్ని దీపిక సందర్శించి సిఎంతో మాట్లాడుతానని చెప్పారని, హామీ ఇచ్చిన విధంగానే ఉరవకొండ పర్యటనకు మంగళవారం ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో తమ ఇన్సెంటివ్ బకాయిలు 67 కోట్లు రావాల్సిన విషయాన్ని సిఎంకు వివరించారన్నారు. త్వరలో బకాయిలు చెల్లింపుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆమె తెలియచేసినందున నేటి నుండి సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఒకవేళ ఇన్సెంటివ్ బకాయిలు మంజూరు చేయకపోతే మరలా తదుపరి కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రీలర్లు, సెరికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయాన్ని ఈ నెల కాదు వచ్చే నెల ప్రారంభిస్తాం

హిందూపురం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

హిందూపురం పట్టణంలోని బెంగుళూరురోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీవాల్మీకి మహర్షి ఆలయాన్ని ఈ నెల కాదు వచ్చే నెల ప్రారంభిస్తామని వాల్మీకి సంఘం మరో వర్గం నాయకుల తెలిపారు. బుధవారం వాల్మీకి సంఘం నాయకులు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్, వెంకటరమణప్ప, సూరి, రిటైర్డ్ ఎస్ఐ లోకేష్, నరసింహమూర్తి, వైటిపి శ్రీనివాసులు, బాబు, తదితరులు మాట్లాడుతూ వాల్మీకి కళ్యాణమండపం నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఒక వర్గం వారు ఆరోపించడంలో నిజాలు లేవని వాటి గురించి చెక్కలు చెప్పడానికి తాము ఎప్పుడైనా సిద్ధంగా వున్నామని వాల్మీకి కులాన్ని రాజకీయాల్లోకి లాగొద్దన్నారు. ఆలయ నిర్మాణానికి మాత్రమే కమిటీని నిర్మించామని దాన్ని ఒకరికి ఇష్టానుసారంగా అడక్ కమిటి ప్రమేయం లేకుండా ప్రారంభిస్తామనడం సరైందికాదన్నారు. ఈ కార్య క్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

లేపాక్షి, జనవరి 24 ప్రభాతవార్త

స్టడీ మెటీరియల్ అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఎంఇఒ నాగరాజు స్టడీ మెటీరియల్ అందచేశారు. అదేవిధంగా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్టడీ మెటీరియల్ సద్వినియోగ ం చేసుకోవాలన్నారు. అదేవిధంగా 8వ తరగతి విద్యార్థులు ట్యాబుల్లో నిక్షిప్తం చేసిన బైజుస్ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార క్రమంలో ఎంఇఒ-2 కుళ్లాయప్ప, హెచ్ఎం ఇషాద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

కంబదూరు,జనవరి 24,ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ వనజఅక్కమ్మ అన్నారు. బుధవారం కంబదూరు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ అడపిల్లల హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించడం బాలికల విధ్యా ప్రముఖ్యత ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల టిచర్లు,విద్యార్థులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

-ఆలయ కమిటీ చైర్మన్‌గా రామానందన్ ఎంపిక

లేపాక్షి, జనవరి 24 ప్రభాతవార్త

ప్రమాణస్వీకారం చేస్తున్న రామానందన్

ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులు

ప్రపంచ ప్రఖ్యాతిగావించిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎంపికైంది. గత 8 సంవత్సరాలుగా ఆలయ కమిటీ ఎంపిక కాలేదు. అయితే ఈ ఏడాది గత నవంబర్‌లో వీరభద్రాలయం కమిటీ ఎంపికకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో భాగంగా దేవాదాయశాఖ కమీషనర్ 7 మంది సభ్యులను ఎంపిక చేసి హిందూపురం దేవాలయశాఖ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజుకు జాబితాను పంపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపికైన ఆలయ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, మంజుల, శంకరప్ప, శాంతమ్మ, సాయిలీల, నాగరాజు, రామానందన్‌లచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 7 మంది సభ్యులకు గాను 6 మంది హాజరుకాగా అందులో రామానందన్ మిగిలిన 5 మంది సభ్యులు ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎంపిక చేశారు. అనంతరం ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం నాట్యమండపంలో కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఇఒ నరసింహమూర్తిలు చైర్మన్‌తో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ మాట్లాడుతూ లేపాక్షి ఆలయ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. ఆలయంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. లేపాక్షిని యూనెస్కోలో చేర్చేందుకు ఉన్నతాధికారులతో చర్చించి డిపిఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధిలో భాగంగా గ్రామ పెద్దలు దేవాదాయశాఖ అధికారులు ఆలయ అర్చకులతో సత్సంబందాలను కలిగి వుండి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎంపికకు సహకరించిన ఆయన ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం ఆలయం నుండి బస్టాండ్ వరకు మోటర్‌సైకిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రామానందన్ చోళసముద్రం శ్రీచౌడేశ్వరిదేవి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డి, వైకాపా నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గోపాలకృష్ణ, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి, బిసలమానేపల్లి సర్పంచు నాగేంద్ర, సిరాజ్, సయ్యద్, నిషార్, దామన్, టైలర్ మూర్తి, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు గోడు పట్టని జగన్‌ను ఇంటికి పంపుదాం

కుందుర్పి, జనవరి 24 ప్రభాతవార్త

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి కోడలు, ఉన్నం మారుతి చౌదరి భాగ్య వరలక్ష్మి, చీరలు పంచుతూ టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటికీ తిరుగుతూ (మహాశక్తి) సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధజకారంలో ఉన్నప్పుడు రైతులకు సబ్సిడితో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు అందించి రైతులకు అండగా ఉండటమే కాకుండా ఇతర ప్రాంతాలకు తమ ఉత్తర్వులను ఎగుమతి చేసే స్థాయికి తీసుకువచ్చారని, నేడు ఈ అసమర్థత ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయిందని ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోడికత్తి కేసు శీనుకు బెయిల్ మంజూరు చేయండి

- దళిత గిరిజన ప్రజాల సంఘాలు డిమాండ్

కంబదూరు,జనవరి 24,ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంధ్ర
- టిడిపి సీనియర్ నాయకులు పిజెఆర్

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగు రెండు రాష్ట్రాల్లో తనకంటూ ఒక పేరు సంపాదించుకున్న పరిటాల రవి మన మధ్య లేకపోవడం బాధాకరం, ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించామని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వెంకటాపురం గ్రామంలో పరిటాల శ్రీరామ్ పరిటాల సునీతలకు పుష్పగుచ్చం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసి పెరుమాళ్ల జీవానందరెడ్డి పరిటాల రవికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సాహసమే ఊపిరిగా పోరాటమే ప్రాణంగా తిరుగుబాటే సిద్ధాంతంగా మరణం ఎదురొచ్చిన వెన్నుఉ చూపని వీరుడుగా తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో అస్తమించని రవిగా కొలువుదీరిన పరిటాల రవీంద్రుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించామన్నారు. తెలుగుదేశం పార్టీ గెలపే ధ్యేయంగా గతంలో శ్రమించి కార్యకర్తలు నాయకులు జీవితాల్లో వెలుగు నింపార న్నారు. పరిటాల రవి అడుగు జాడలలోనే పరిటాల శ్రీరామ్ నడుస్తున్నారన్నారు. ప్రనజలు మన్ననలు పొందుతున్న పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు,పిజెఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పరిటాల సునీతకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిభిరం

కూడేరు, జనవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పయ్యావుల సోదరులు ఆశీస్సులతో గుండారపు శ్రీధర్ చౌదరి సహకారంతో స్థానిక వివేకానంద స్కూల్ ఆవరణంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే తెలుగుదేశం పార్టీ నాయీబ్రాహ్మణ సాధికార సమితి సంఘం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయీబ్రాహ్మణ సాధికార సమితి సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు హరి, కూడేరు మండలం సర్పంచు లలితమ్మ, కూడేరు 14వ వార్డు మెంబర్ రామాంజినేయులు, ఉదిరిపికొండ పురుషోత్తం పాల్గొన్నారు. దాదాపు 200 మంది కంటి పరీక్షలు చేశారు. పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కడప జిల్లాలోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా చేస్తామని త ఎలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ.. పయ్యావుల సోదరులు, గుండారపు శ్రీధర్‌చౌదరి సహకారంతో ఈ క్యాంపును నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఇంతటి గొప్ప ప్రజా సేవకు సహకరి చినటువంటి తెలుగుదేశం పార్టీకి పయ్యావుల సోదరులకు, శ్రీధర్ చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి బ్రా హ్మణ టిడిపి సాధికార సమితి డైరెక్టర్ ఆత్మకూరు ఆనంద్ సిఎం రాజు, ఉరవకొండ, టిడిపి సాధికార సమితి నాయీబ్రాహ్మణ అధ్య క్షులు నాగరాజు, రమణ, రామా ంజినేయులు, రాజు, ప్రసాద్, రమణ, నాగేంద్ర, ప్రసాద్, కూడేరు నాయీబ్రాహ్మణ సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతంగా పూర్తి చేయడం జరిగింది.

కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఆదర్శనగర్,సుందరయ్య కాలనీ ఇంటీ గుత్తలపై వాడివేడిగా చర్చ
సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి - ఇన్‌డిసిప్లిన్ కింద కార్యదర్శి
లక్ష్మినారాయణకు సోకజ్ నోటీసులు ఇవ్వండి - మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,జనవరి 24 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ కార్యదర్శి లక్ష్మినారాయణ ప్రజాప్రతినిధులను గౌరవించకుండా ఆ గౌరవంగా నోటీకివచ్చినట్లు మాట్లాడినందుకు ఆయనకు ఇన్ డిసిప్లిన్ కింద సోకజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓకు జెడ్పిటిసి చంద్రకుమార్ తెలిపారు. ఆదర్శనగర్,సుందరయ్య కాలనీలో నివసించే ప్రజల ఇంటీ గుత్తలపై వాడివేడిగా చర్చ కొనసాగింది.ప్రజల సమస్యలు పరిష్కరానికి అధికారులు కృషి చేయాలని ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య అధ్యక్షతన ఎంపిడిఓ వై.పుల్లయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రూరల్ మండలం తాగునీటీ సమస్య లేకుండా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శ్వాశత పరిష్కారం చూపు తున్నారని కావున పైపులైన్ పనులు త్వరగా జరిగే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాత పెద్ద ఎత్తున పేద ప్రజలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చాని ఇంక ఎంతో మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని వారి అందరికి ఇంటీ స్థలాలు త్వరగా ఇవ్వాలన్నారు.కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఆదర్శ నగర్,సుందరయ్య కాలనీలో నివసించే ప్రజలకు ఇంటీ గుత్తలు ఇవ్వకుండా కార్య దర్శి కాలయాపన చేస్తుందాన్ని జెడ్పిటిసి ,పంచాయితీ ప్రజా ప్రతిని ధులు సమావేశంలో తెలపగా ఈ విషయంపైన కార్యదర్శిని అధికా రులు ఎందుకు ఇవ్వడం లేదని కోరగా ఆ కాలనీకి చెందిన సర్వే నెంబరు రూరల్ పరిధీలోది కాదు అర్బన్‌లోనిది అంతే కాకుండా అది కోర్టులో ఉండంతో ఇవ్వలేదని సమాదానం ఇవ్వడంతో అర్బన్ పరిధీలోనిధి అయితే గత 20 సంవత్సరాలుగా పని చేసిన కార్యదర్శులు ఇంటీ పన్నులు ఏవిధంగా కట్టించు న్నారని నీలదీయంతో కార్యదర్శి ప్రజాప్రతినిధులకు సరైన సమాధానం చెప్పకుండా దురుచుగా సమాధానం ఇవ్వడంతో కార్యదర్శిని నీవు ఒక అధికారిగా మాట్లాడు రౌడీలాగు మాట్లాడవద్దు అంటు నీలదీశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్,వైస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారె డ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు,హౌసింగ్ డిఈ రామ్మూర్తి, సర్పంచులు, ఎంపిటిసిలు,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్య దర్శు లురామ కృష్ణా,ముత్యాలురెడ్డి, రమాదేవి,ప్రేమ్‌కుమార్, హిదయ తుల్లా, సర్దార్‌వలి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ వై.పుల్లయ్య

ప్రజాప్రతినిధులతో గొడవ పడుతున్న కక్కలపల్లి కాలనీ కార్యదర్శి

నేడు దర్గా ఉరుసు వేడుకలు

అనంతపురం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కొడిమి గ్రామ శివారు రాచానపల్లి దర్గా వెలసిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసీం ఖాద్రీ అల్ మారుఫ్ హజరత్ సయ్యద్ భాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా ఉరుసువేడుకలు గురువారం సాయంకాలం 5గంటలకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని హసనత్ దర్గా కమిటీ,రాచానపల్లి,కొడిమి దర్గా వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడిమి గ్రామ శివారు రాచానపల్లి దర్గా వెలసిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసీం ఖాద్రీ అల్ మారుఫ్ హజరత్ సయ్యద్ భాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా సకల జనావళికి సహృదయంతో స్వాగతం పలుకుతూ వెల్లి విరిసిందని,సర్వ మతాలకు ఆదర్శంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలుతున్న ఈ దర్గా అన్ని విధాల ముస్తాబు అవుతుందని నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన అహ్మద్ భాషా ఖాదిరి స్వామి తనయులు సద్గురు డా.హజరత్ సయ్యద్ హుస్సేన్ బాదుషా స్వామి వారు ఈ దర్గాలో ప్రత్యేక దైవ ప్రాంతరథనలు నిర్వహించి కుతమతాలకు అతీతంగా జరిగే ఈ దైవ కార్యక్రమంలో హిందూ,ముస్లీం,సోదరులు సమైక్యంగా పాల్గొన్ని దర్గా వద్ద పలు ఆధ్యాత్మిక ప్రసాంగాలు,అన్నదాన,పకీర్ల జల్సాలు కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలందరూ దైవ కార్యక్రమంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వహుకులు కోరారు.

బాషావలి షా దర్గా

స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 31లోపు వివరాలను నమోదు చేయండి

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

ఫిబ్రవరి 2023లో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్‌స్కాలర్‌షిప్ పరీక్షలో ఎంపిక అయిన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకొనుటకు ఈ నెల 31 తదుపరి ఎటువంటి పొడిగింపు ఉండదు అని విద్యా మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారు తెలియజేసినట్లు ప్రభుత్వ పరీక్షల కార్యయలం సంచాలకులు డి.దేవానందరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థి వివరములు అనగా విద్యార్థి పేరు, పుట్టిన తేది, విద్యార్థి తండ్రి పేరు ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా మెరిట్ కార్డుపైన ముద్రించిన విధంగానే ఆధార్‌పైన ఉండాలని తెలియజేశారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థలలో క్యాట్ విజయోత్సవ ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

అనంతపురంజోన్ పరిధిలో శ్రీ చైతన్య విద్యా సంస్థలలో డిసెంబర్‌లో నిర్వహించిన క్యాట్ లెవెల్ 2 పరీక్షల్లో విద్యార్థులు విజయదుందిబిని మోగించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ ఏజిఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వీరిలో క్యాష్ ప్రైజ్ విన్నర్స్ 69 మంది విద్యార్థులు వీరిలో 3వేల రూపా యలను టీ చైత్ర ఎం ప్రేరణ జె రోహిత్, 2వేలను డి.నిత్యశ్రీ, వెయ్యి రూపాయలను 65 మంది విద్యార్థులు సాధించారు. వీరితోపాటు 1277 మంది విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఇంతటి విజయాన్ని సాధజంచిన విద్యార్థులను, ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని ఏజిఎం సుబ్బారెడ్డి, ప్రత్యేకంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, డీన్లు, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్‌లు, కోఆర్డినేటర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

జువారి ఫార్మ హబ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మోగా వైద్య శిబిరం

ఆత్మకూరు,

జనవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామాలింగేశ్వర కళ్యాణ మండపంలో బుధవారం జువారి ఫార్మ హబ్ లిమిటెడ్,జై కిసాన్ జంక్షన్ వారి ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆసు పత్రి సౌజన్యంతో మోగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని జువారి కంపెనీ జోనల్ హెడ్ మురళీకృష్ణ,సిబ్బంది ప్రారంభించారు.వైద్య శిబిరం నందు బీపి,షుగర్ పరీక్షలు,గుండె,కంటి సంబంధిత సమస్యలకు అనుభవం గల స్పెషలిస్ట్ సవేరా డాక్టర్లు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైనా వారికి తగు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరాన్నికి మండలంలోని 300 మంది హాజరై వివిధ పరీక్షలు చేయించుకోగా అందులో 16 మందికి కంటి ఆపరేషన్లుకు,ఒక్కరుకు గుండె సంబంధించిన సమస్యను గుర్తించామని తెలిపారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో జువారి కంపెనీ మార్కెంటింగ్ మేనేజర్ రవీంద్ర,డిప్యూటీ మేనేజర్ విశ్వశ్,మేనేజర్ నాగలింగం,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న మండల ప్రజలు

డీఈవో ఆఫీసులో కనిపించని ఆర్‌టిఐ బోర్డు...! ఇన్‌చార్జ్ డీఈవో నిర్లక్ష్యమే కారణం

అనంతపురం నూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇన్‌చార్జ్ డీఈవో నిర్లక్ష్యం వలన ప్రస్తుతం తాత్కాలిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆర్‌టిఐ బోర్డు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదిమూర్తి నగర్‌లో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తాత్కాలికంగా దాదాపు రెండేళ్ల క్రితమే ఏర్పాటు చేశారు. కానీ అధికారులు అక్కడ ఆర్‌టిఐ బోర్డు ఏర్పాటు చేయలేదు. ప్రతి కార్యాలయంలో కనిపించే ఆర్‌టిఐ బోర్డు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కనిపించకపోవడంతో అధికారుల తీరును పలువురు టీచర్లు, హెచ్ఎంలు, ఎంఈవోలు, ప్రజలు తప్పు బడుతున్నారు. ఇది తాత్కాలిక కార్యాలయం అని, పాత ఆఫీసు (కమలానగర్)లో ఆర్‌టిఐ బోర్డు ఉందని సంబంధిత విభాగం అధికారులు చెబుతుండటం గమనార్హం. పాత ఆఫీసులో పరీక్షల విభాగం, డిసిఈబి తప్ప ఇతర ప్రధాన సెక్షన్లు అన్నీ తాత్కాలిక కార్యాలయంలోనే ఉన్నాయి. తాత్కాలిక కార్యాలయం నుంచే జిల్లా విద్యాశాఖ పాలన మొత్తం కొనసాగుతుంది. ఇలాంటి కార్యాలయంలో ఆర్‌టిఐ బోర్డు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కనీసం పాత ఆఫీసులోని ఆర్‌టిఐ బోర్డులో పబ్లిక్ సమాచార అధికారి, అసిస్టెంట్ సమాచార అధికారి,అప్పీలు అధికారి ఎవరు? అన్నది ప్రస్తుత అధికారుల పేర్లు రాయకపోవడం గమనార్హరం. ప్రస్తుతం అదే కార్యాయలంలో పనిచేస్తున్న ఏడి ఇన్‌చార్జ్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఐదు నెలలు అవుతోంది. ఆయన ఛాంబర్ పక్కన ఆర్‌టిఐ బోర్డు ఏర్పాటు చేయడానికి సిబ్బంది పెయింటింగ్ వేయించారు. కానీ అందులో ఎలాంటి ఆర్‌టిఐ వివరాలు రాయలేదు. ఓ అధికారి ఎలాంటి వివరాలు రాయెద్దు అని చెప్పినట్లు సంబంధిత విభాగం ఉద్యోగులు చెబుతున్నారు. ఇక ప్రతి రోజు ఇన్‌చార్జ్ డీఈవో ఆఫీసుకు వస్తున్నప్పటికీ ఆయన ఆఫీసులో ఆర్‌టిఐ బోర్డు ఉందా? లేదా? అని కనీసం ఆరా తీయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం. అధికారులు ఆర్‌టిఐ బోర్డును ఏర్పాటు చేయకపోవడాన్ని చూస్తే ఆ చట్టాన్ని ఎంత గౌర విస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కనీసం ఇప్పటికైనా ఇన్‌చార్జ్ డీఈవో నిర్లక్ష్యం వీడి తాత్కాలిక కార్యాలయంలో ఆర్‌టిఐ బోర్డును ఏర్పాటు చేయా లని, పాత కార్యాలయంలో ఆర్‌టిఐ బోర్డులో ప్రస్తుత అధికారుల పేర్లు రాసే లా చర్యలు తీసుకోవాలని పలువురు టీచర్లు, హెచ్ఎంలు, ఎంఈవోలు, ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు ఏమాత్రం స్పంది స్తారన్నది వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు ఇన్‌చార్జ్ డీఈవోకు వార్త విలేఖరి ఫోన్ చేయగా....ఆయన చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

తాత్కాలిక డీఈవో ఆఫీసులో ఆర్‌టిఐ వివరాలు లేక ఖాళీగా ఉన్న బోర్డు

బిసిలకు రాజ్యాధికారం టిడిపితోనే సాధ్యం
- జయహో బిసి సదస్సులో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, జనవరి 24 ప్రభాతవార్త

బిసిలకు రాజ్యాధికారం టిడిపితోనే సాధ్యమని ఆపార్టీ గుంతకల్లు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని రెహమత్ పంక్షన్ హాల్ నందు బుధవారం సాయంత్రం జయహో బిసి సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మాట్లాడుతూ వైసీపీ అధికారాన్ని చేపట్టగానే బిసిలతో పాటు అన్నివర్గాల ప్రజలకు రక్షణ కరువైందని పాలకులు జీవించే హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ తదనంతరం చంద్రబాబునాయుడు బిసిలకు వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు ముందుకెళ్తున్నారని ఈక్రమంలో ఆయన జీవన శైలి బిసిల జీవనశైలి ఒకటే అన్నారు. బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివి ధాల అండగా నిలువాలని అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయించటం జరిగిందన్నారు. బిసిలు బలహీనులు కాదు బలవంతులు అన్నది టిడిపి నినాదం అని పార్టీ ఆవిర్భావం నుండి బిసిలకు సముచిత స్థానాన్ని కల్పించటం జరిగిందని తెలియజేశారు. నియోజకవర్గ యువనాయకుడు ధర్మతేజ్‌గౌడ్ మాట్లాడుతూ టిడిపి హాయంలోనే బిసిలకు పెద్దపీట వేస్తూ రాజకీయ ప్రాధాన్యత కల్పించటం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డే శివ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, సీనియర్ నాయకులు కే.సి.హరి, పాళ్యం నారాయణ స్వామి, రాజే ష్ నాయక్, రమేష్‌నాయక్, బిసి సాధికార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గాధిలింగగౌడ్, జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిసి నాయకులు ఆవుల కృష్ణయ్య, గంజి నాగరాజు, జింకల సంజీవ, కరూరు శివశంకర్, లక్ష్మి నరశింహ, వడ్డే వన్నూర్, వాల్మీకి ప్రతాఫ్, నాగేంద్ర, హరి, నారాయణ స్వామి, రమేష్, చంద్రశేఖర్, సుంకప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

ఆదర్శరైతు నేత జడ్ వీరారెడ్డి

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 24,ప్రభాతవార్త: సిపిఎం సినీయర్ నాయకులు గుత్తి మాజి సమితి అధ్యక్షులు జడ్ వీరారెడ్డి 19వ వర్ధంతి సభ నేడు గణేనాయక్ భవనంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ రైతుగా న్యాయవాదిగా రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడుగా సమితి ప్రసిడెంట్‌గా కమాన్యూస్టు నేతగా ఇలా భహు రంగాలలో రాణించిన వ్యక్తి జడ్ వీరారెడ్డి అన్నారు.గుత్తి తాలుకాలోని పెద్ద వడుగూరు గ్రామంలో ధనిక రైతు కుటుంభంలో జన్మించిన వీరారెడ్డి విద్యార్థి ధశలోనే అభ్యుదయ భావాలపై ఆకర్షితుడై కమ్యూనిస్టు నేతగా మారారు. మార్క్సిస్టు సహిత్యాన్ని ఆధ్యయనం చేసి కమ్యూనిస్టు భావాలపై ఆకర్షించబడ్డాడు.ఆయన లా చదువు పూర్తి చేసినప్పటికి వృత్తికి పరిమితం కాకుండా ప్రజా ఉద్యమాలలో ఉండేందుకు నిర్ణయించుకున్నారు.రైతు సంఘం ద్వారా సమస్యలపై పోరాటాలను నిర్వహించడం తన జీవిత లక్ష్యంగా భావించారు.గుత్తి సమితికి జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటి చేసి విజయం సాధించారు.ప్రజా ప్రతి నిధిగా తన పధవీ కాలంతో తాలుకాలో విత్తృతంగా పర్యటించి గ్రామాలకు మంచి నీరు, పశశాలలు, విధ్యుత్,రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం అభిరాల కృషి చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయడం కోసం అనేక పోరాటాలు చేసి అభివృద్ధి పనులను,పనులకు నిధులు సాధించారు.విటివల్ల గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల్లో మంచి సంభందాలు ఏర్పాడ్డయి.ఒక వపై రైతు నేతగా పంటలకు గిట్టు బాట ధర,సాగు నీరు లాంటి సమస్యలపై పోరాడు తునే మరోవైపు రైల్వే కార్మికుల చట్టబద్ధంగా రావాల్సిన అంశాలపై కోర్టుల ద్వారా ప్రత్యక్ష పోరాటాల ద్వారా కృషి చేశారు.అధిలక్ష్మి మ్మను కులాంతర వివాహం చేసుకోని డాక్టర్ చదువు పూర్తి చేయించి,గుత్తి ప్రాక్టిస్ పెట్టించి ప్రజలకు వైధ్య సహాయం అందించే టట్లు ప్రోత్సహించారు.తన 67వ సంవత్సర వయస్సులో జిల్లాలో పట్టు రైతులు సమికరించేందుకు హజుందూపురం ప్రాం తానికి వెళ్లి అక్కడ జరిగిన పోలీస్ లాఠి చార్జిలో తీవ్రంగా గాయ పడ్డారు. జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తు రైతు సంఘం నిర్మాణానికి కృషి చేశారు. ఆయన ఆశించిన సోషియలిజాన్ని సాధించేందుకు కృషి చేయ డమే ఆయనకు అర్పించే నిజమైన నావాళులని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, వెంకట నారాయణ, నాగమణి, నాయకులు సురేష్, వన్నూరప్ప,శివ,హరీష్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి - యుటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలో గోవింద రాజులు లింగమయ్య హెచ్చరిం చారు. బుధవారం సాయ ంత్రం అనంతపురం పట్టణంలో ఉపాధ్యాయ భవనము నుంచి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అప్రజాస్వామిక, అహంకారపూరిత, నిరంకుశ వైఖరులను వ్యతిరేకిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉద్యో గ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల ప్రజాస్వామికంగా, అహంకార పూరితంగా, నిరంకు శంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య,జిల్లా సహాధ్యక్షులు రామ ప్ప, సరళ, జిల్లా కార్యదర్శిలు సంజీవకుమార్, శేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ,మోడల్ స్కూల్ నాయకులు శివానంద, అనంతపురంకార్పోరేషన్ నాయకులు ఆదిశేషయ్య, శ్రీనివాసులు, నాగేంద్ర, మల్లికార్జున, వివిధ మండలాల నాయకులు హెంద్రీ వీరేశ్వరాచారి, పవన్‌కుమార్, చంద్రమోహన్, లక్ష్మిదేవి, దివాకర్ దస్తగిరి రఘు, నాగరాజు, ఉమాపతి, పుల్లయ్య, ఇక్బాల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న యుటిఎఫ్ నేతలు

సాయితేజ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

కూడేరు, జనవరి 24 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు తలపూరు చిరంజీవి పెద్ద కుమారుడు వికలాంగుడు సాయి తేజ అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. అబ్బాయి సాయి తేజ మరణించి సంవత్సరం కావడంతో వారి పెద్దకుమారుడు జ్ఞాపకార్థం బుధవారం స్థానిక కూడేరు మండల కేంద్రంలోని ఆర్డిటి వికలాంగుల విద్యార్థుల సెంటర్‌లో దాదాపు 150 మంది దాకా విద్యార్థులకు సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయి తేజ కుటుంబ సభ్యులు తల్లి ఆదెమ్మ, తండ్రి చిరంజీవి, తమ్ముడు విష్ణు, చెల్లెలు స్నేహలు మాట్లాడుతూ.. మా పెద్దకుమారుడు సాయితేజ వికలాంగుడు మా కుమారుడు మరణించడంతో వికలాంగుల సాధక బాధలు ఎలా ఉంటాయో వారి ఇబ్బందులు ఎన్నో రకాలుగా గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది షణ్ముఖం, ఆంజినేయులు, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మన్న, ఎం

04ATP24_04ATP24.qxd 24-01-2024 PM 11:44 Page 1

28న ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అనంత పర్యటన

- ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి నమ్మకమైన భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై.ఎస్.షర్మిల ఈనెల 28న ఆదివారం అనంతపురానికి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ వెల్లడించారు. షర్మిల పర్యటన జయప్రదం కోసం పార్టీ శ్రేణులను సమా యత్తం చేయ డానికిగాను ఆయన బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండకు జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసివచ్చి స్థానిక సత్యం కల్వెన్షన్ హాల్‌లో వారితో మాట్లాడారు. అంతకు ముందు విలేఖరుల సమావేశంలో మాట్లాడిన డాక్టర్ సాకే శైలజనాథ్ వై.ఎస్.షర్మిల 28న సాయంత్రం 6 గంటలకు అనంతపురం వస్తారని ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తారని ఈ సందర్భంగా కొందరు పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. లలిత కళాపరిషత్‌లో సమావేశం నిర్వహించాలని సూత్రప్రాయంగా నిర్ణయా నికి వచ్చామని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున తరలి వచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి నమ్మకమైన భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. నేటి అస్తవ్యస్త రాజకీయాల్లో దిక్సూచిగా పనిచేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. కేవలం 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టుగా ఉన్న హంద్రీనీవాను 50 టీఎంసీల సాగు, తాగునీటి ప్రాజెక్టుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. పాలనపరమైన లోపాల కారణంగా నేడు రాయలసీమ, ముఖ్యంగా అనంత పురం జిల్లా అన్యాయానికి గురవుతూ క్షామ పరిస్థితులను ఎదుర్కొంటోం దన్నారు. ఏపీసీసీ అధ్యక్షులు షర్మిల రాయలసీమ, అనంతపు రం జిల్లా అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పోరాటాలపై నాయకు లు, కార్యకర్తలు, మేధావులతో అభిప్రాయాలు తీసుకుంటారన్నారు. అనంత పురం జిల్లా అభివృద్ధికి దివంగత ఉప రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి కృషి చేశారని ఆతరువాత హంద్రీనీవా ద్వారా క్రిష్ణా జలాలను జిల్లాకు తీసుకొ చ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనన్నారు. రాష్ట్ర పురోగాభి వృద్ధి, రాయ లసీమ అభివృద్ధిపై దృష్టిపెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ సమా వేశంలో డీసీసీ అధ్యక్షు లు బి.ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ విభా గం రాష్ట్ర అధ్యక్షులు దాదాగా ఢీ, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త ప్రభాకర్, ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీన, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు పులిరాజు, నాయకులు అబ్బాస్, సుధాకర్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ తదితరులు

వ్యాసాపురం గ్రామంలో ఘనంగా మారెమ్మ, దేవమ్మ దేవిల ఊరి దేవర

-హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం పుష్యమాస చతుర్థశి బుధవారం గ్రామ దేవతలు మారెమ్మదేవి, దేవమ్మదేవి ఊరి దేవర కార్యక్రమం వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. తెల్లవారుజామునే అమ్మవారికి పోతును బలిఇచ్చి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకాగా గ్రామ సర్పంచ్ సీతారాములు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. ఎమ్మెల్యే అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఊరి దేవర కారణంగా గ్రామంలో ఇంటికి ఒకటి రెండు చొప్పున పొట్టేళ్ళు, మేకలు గొర్రెలు కొట్టి బంధుమిత్రులకు విందు అందించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దేవర కార్యక్రమంలో పాల్గొన్న రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి : వ్యాసాపురం గ్రామంలో జరిగిన గ్రామ దేవతలు మారెమ్మదేవి, దేవమ్మదేవిల ఊరి దేవర కార్యక్రమంలో రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన గ్రామానికి చేరుకోగానే అభిమానులు ఘన స్వాగతం పలికారు. వై.మధుసూదన్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శించుకొని అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు.

మారెమ్మ, దేవమ్మదేవి అమ్మవార్లను దర్శించుకొంటున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

అమ్మవార్లను దర్శించుకొంటున్న రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి

అభివృద్ధే జగనన్న లక్ష్యం

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి - రూ.1.40 కోట్ల శ్రీ భోగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, రూ.5 కోట్ల రోడ్డు నిర్మాణానిక భూమిపూజ

పామిడి, జనవరి 24 ప్రభాతవార్త

అభివృద్ధే జగనన్న లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు రూ. 1.40 కోట్ల సిజిఎఫ్ నిధులతో విమాన గోపురం, ఆలయ పునర్నిర్మాణం, పిఆర్ఆర్ ప్లెయిన్ నిధులు హైఇంప్యాక్ట్ రూ.5 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణ పనులకు బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులుతో కలిసి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి భూమి పూజ చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముదుకెళ్తూ సంక్షే మానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాక్షించారు. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్నివ ర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గదర్శకులుగా మారారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరో సారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాం జనేయులుకు ఘనస్వాగతం పలికిన శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, వైసీపీ శ్రేణులు వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, వైసీపీ రూరల్, పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, చుక్కలూరు ధిలీఫ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ఎం.హెచ్. అనీల్ కుమార్‌రెడ్డి, ఆర్.సి. వెంక ట్రామిరెడ్డి, బెల్లాల రమణారెడ్డి, బైపిరెడ్డి, ముంటి మడుగు సూరి, వంకరాజుకాల్వ నరశింహ, నాగేశ్వర్‌రెడ్డి, అడ్వకేట్ దత్తు, రజాక్, మునగల రంగనాయకులు, అబూ సాలెహా, సల్లాఉద్దీన , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భోగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైవీఆర్, బోయ గిరిజమ్మ, పామిడి వీరా

సిసి రోడ్లు నిర్మాణ పనుల శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో మహిళా సాధికారత

వైఎస్సాఆర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు/అనంతపురం రూరల్,జనవరి 24 ప్రభాతవార్త:

సమాజంలో సగ భాగమైన మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరాతో పాటు సున్నా వడ్డీ, చేయూత, కళ్యాణమస్తు, షాదీతోపా తోపాటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళా సాధికారత కోసం అమ్మఒడి,విద్యా దీవెన,వసతి దీవెన లాంటీ పథకాల నిధులనునేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలలో జమ చేస్తున్నారన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లిలో వైఎస్సార్ ఆసరా పథకం కింద 63 సంఘాలకు 630 మంది సభ్యులకు రూ.39 లక్షల 12వేల 471 నాలుగొవ విడతలో మంజూరు చేయడంతో ఆ చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మండల నాయకులతో కలసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో 56 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 2.58 లక్షల కోట్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతా ల్లో సిఎం జగన్‌మోహన్‌రెడడ్డి జమ చేయడం జరిగిందన్నారు. గతంలో నారా చంద్రబా బునాయుడు డ్వాక్రా సంఘాల మహిళాలను మోసం చేయడం జరిగింద న్నారు. రాప్తాడులో గతంలో ఉన్న పాలకులు ఏమాత్రం పట్టించు కోలేదని కాని నేను అలాకాదాని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేం దుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న హయంలో నియోజ క వర్గాంలో 10 వేల ఇల్లు మంజూరు అయ్యాయని మరో 14 వేల ఇళ్లు మంజూరు కావడం జరుగుతుందన్నారు.పేద ప్రజలకు ఉచితంగా బోర్లు వేశామన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా ఆర్డీటీ స్టేడియంలో బుధవారం వాలీబాల్ క్రీడలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్ల య్య, ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, జెడ్పిటిసి చంద్రకుమార్, ఏడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, మండల కన్వీనర్ గొవిందరెడ్డి, సర్పంచ్ గార్లదిన్నె కృష్ణయ్య,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శులు సర్దార్‌వలి, నరసింహారెడ్డి, మండల,స్థానిక నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళాలకు వైఎస్సాఆర్ ఆసరా చెక్కును అందజేస్తున్న దృశ్యం

వాలీబాల్ విజేతలకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

విద్యార్థికి బాల పురస్కారం అవార్డు

విశాఖపట్నం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

పరిగి మండలం కొడిగి నహళ్లి గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సూర్యప్రసాద్ అనే విద్యార్థి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2022 సంవత్సరంలో ఆఫ్రికా ఖండంలో తంజానియా దేశంలోని కిలిమంజారో పర్వతాలను అదేవిధంగా లడక్ ప్రాంతంలోని దక్షిణ పర్వతాన్ని అధిరోహించినందుకు గాను సూర్యప్రసాద్‌కు అవార్డు లభించింది. సూర్యప్రసాద్‌ను దేశ ప్రధాని నరేంద్రమోడి అభినందించారు. విద్యార్థికి అవార్డు లభించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సూర్యప్రసాద్

ఈ నెల 27వ తేదిన ఉరవకొండకు చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో చర్చించి సభ విజయవంతంకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి పార్టీ అరాచక పాలనలో నలిగిపోయిన జనంకు బాసటగా నిలిచేందుకు తమ నేత చంద్ర బాబు నాయుడు ప్రతి పార్లమెంట్ నియోజ కవర్గం లోనూ కదలిరా సభలను నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. ఉరవకొండ సభకు లక్షల మంది జనం హాజరయ్యే విధంగా అరాచకపా లనను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను సమీకరించి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలపై వారికి తెలియ చెప్పడం, అవగాహన కల్పించడం ఈ సభ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిం చేందుకు రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభలకు నిర్వహిస్తుందని చెప్పారు. ఇప్పటి దాకా జరిగిన అన్ని ప్రాంతాల్లో కంటే మిన్నగా ఉరవకొండలో జరిగే రా కదలిరా కార్యక్రమానికి జన సమీకరణ చేస్తామని కాలవ శ్రీనివాసులు తెలిపారు. టిడిపి సమన్వయ కమిటీ సమావేశానికి కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్,మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి, చౌదరి,జితేం ద్రగౌ డ్, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, సింగనమల సమన్వయ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, ఆలం నర్సనాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ అధ్యక్షులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా నేతలు

ఘనంగా శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ జాతర

- రాతిదూలపు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వైవీఆర్, ఏడిసిసిబి మాజీ చైర్మెన్ పామిడి వీరా

పామిడి, జనవరి 24 ప్రభాతవార్త

పట్టణ శివారుప్రాంతం కొండూరు రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుం టెమ్మ అమ్మవార్ల 16వ జాతర ఘనంగా జరిగింది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవార్ల కృపకు పాత్రులయ్యారు. జాతరను పురష్కరించుకుని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల రద్దీతో దేవాలయ ప్రాంతం కిటకిటలాడింది. దేవాలయ కమిటీ సభ్యులు రాతిదూలపు పోటీలను నిర్వహించగా జాతర సందర్భంగా గత కొన్నేళ్ళుగా ఇక్కడ ఆనవాయితీగా జరుగుతున్న రాతిదూలపు పోటీలను గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డిలు ప్రారంభించగా నిర్వాహకులు వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఎం పీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డిలు శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్లను దర్శించు కుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భ ంగా వారు మాట్లాడుతూ దేవాల యాల అభివృద్ధికి కృషి చేస్తూనే ప్రజాభ్యు న్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి రాతిదూలపు పోటీ మొదటి బహుమతిగా రూ.50 వేలను అందజేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్, పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయ ణరెడ్డి, జోజోడే కుమార్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, చుక్కలూరు ధిలీఫ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ఎం.హెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్.సి.వెంక ట్రా మిరెడ్డి, బెల్లా ల రమణారెడ్డి, బైపిరెడ్డి, ముంటిమడుగు సూరి, వంకరా జుకాల్వ నరశింహ, నాగేశ్వర్‌రెడ్డి, అడ్వకేట్ దత్తు, రజాక్, మునగల రంగనాయకులు, అబూ సాలెహా, సల్లాఉద్దీన , మనోజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాతిదూలపు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్.

జ్ఞాపికను అందుకుంటున్న పామిడి వీరాంజనేయులు

అనంతలో శాంతి సద్భావన యాత్రకు భారీ సన్నాహాలు - అశ్వర్థనాయక్ వెల్లడి

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో

సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జనవరి 26వ తేదిన శుక్రవారం రోజు అనంతపురం పట్టణంలో శాంతి సద్భావన యాత్ర నిర్వహిస్తున్నట్లు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గం సభ్యులు అశ్వర్థనాయక్ తెలియజేశారు. గత 8 ఏళ్లుగా రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26వ తేదిన అనంతపురం నగరంలో శాంతి సద్భావన యాత్రను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను వివిధ సంఘాల వారిని ఆహ్వా నించినట్లు ఆయన తెలిపారు. మహోన్నత ఆశయంతో శాంతి సద్భావన యాత్రను సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గం సభ్యులు అశ్వర్థనాయక్, ఎఐఎస్ ఎఫ్ జిల్లా అద్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ తెలిపారు. సద్భావన యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 285 జయంతి మహోత్సవాలు అనంతపురం జిల్లా గుత్తి మండలం సేవా ఘడ్‌లో ఈ నెల ఫిబ్రవరి 13వ తేది నుంచి 15వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తు న్నామన్నారు. సేవా ఘడ్‌లో నిర్వహించే ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బంజారీలు, సుగాలిలు, లంబాడీలు ఇతర కులాల వారు పెద్ద ఎత్తున తరలివస్తారని వారు తెలియజేశారు. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 14 కోట్ల మంది బంజారీలు, సుగాలిలు, లంబాడీలు ఇతర కులాల వారు ఈ సేవా గడ్‌కు భక్తులుగా ఉన్నారని వారు తెలియజేశారు. అంగరంగ వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. జయంతి మహోత్సవాలను పురస్కరిం చుకుని వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు, సేవా ఘడ్‌లో జరుగుతాయని ఈ కార్యక్రమాలకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి అతిథులు రానున్నారని వారు తెలియజేశారు. ఈ ఉత్సవాల నిర్వ హణకు జిల్లా ప్రజలందరూ చేయూతనివ్వాలని నిర్వహకులు విజ్ఞప్తి చేశారు.

అశ్వర్థనాయక్

అనంతపురం అల్ట్రామారతాన్ 9వ ఎడిషన్ విజయవంతంగా ముగిసింది

- 24న జరిగిన 170 కిలోమీటర్ల పరుగులో వివిధ దేశాలు,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా నుండి 132 మంది పాల్గొన్నారు

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 24,ప్రభాతవార్త: అనంతపురం జనవరి 24 భారతదేశంలోనే ఏకైక రిలే అల్ట్రామారతాన్ అయిన అనంతపురం అల్ట్రా మారతాన్ 9వ ఎడిషన్ జనవరి 23వ తేది సాయంత్రం 4.30 గంటలకు కుందిర్తి నుండి ప్రారంభమైన జనవరి 24వ తేది మధ్యహ్నం 12.30 గంట లకు బత్తలపల్లి అనుపత్రి వద్ద ముగిసింది.ఈ వార్షిక పోటిలేని సంఘిభావ కార్యక్రమాన్ని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు నిర్వహించింది. అనంతపురం అల్ట్రామారతాన్ యేక్క 9వ ఎడిషన్ ఆంధ్రప్ర దేశ్ మరియు తెంగాణ రాష్ట్రాల లోని గ్రామిణా సమాజాలకు మద్దతు ఇవ్వడానికి ఆర్డిటీ చేస్తున్న ప్రయత్నా లకు సంఘీభావం తెలుపుతూ గ్రామిణ ప్రజలలో ఆరోగ్య మరియు శరిర దృఢత్వం కోసం పరుగు మరియు నడకను ప్రోత్సహిం స్తుంది.ఈ వా రం జరిగిన అనంతపురం 10కె పరుగు మరియు 5కె నడక, అనంత పురం కమ్యూనిస్టు పరుగు మరియు అల్ట్రామారతాన్ వంటి వివిధ కార్యక్రమాలలో 500 మందికి పైగా రన్నర్‌లు పాల్గొని అనంతపురం అల్ట్రామారతాన్ 9వ ఎడిషన్‌ను విజయవంతం చేశారు.ఈ అల్ట్రామారతాన్ ఎడిషన్‌లో స్పెన్, ఇటలీ,అర్జెంటినా,ఈక్వెడార్ మరియు భారతదేశానికి చెందిన రన్నర్‌లు పాల్గొన్నారు.విశిష్ట రిలే అల్ట్రామారతాన్ ఈవెంట్‌లో 67 మంది విదేశీయులు మరియు 65 మంది భారతీయులతో కూడిన మొత్తం 132 మంది రన్నర్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గురించి ఆర్డిటీ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ అన్నెఫెర్రర్ మాట్లాడుతూ ఈ సంఘిభావ పరుగులో పాల్గొన్న మీ అందరికి అభినందనలు.జనవరి 24 ఎల్లప్పటికి ప్రత్యేకమైన రోజు ఎందుకంటే తొమ్మిది సంవత్సరాల క్రితం జూన్‌మ్యానివల్ ఈ కార్యక్రమంను ప్రారంభి ంచారు.ఒంటరిగా 120 కిలోమీటర్లు పరిగుత్తాడు.ఈ రన్ ప్రపంచం లోనే వివిధ ప్రాంతాల నుండి అనేక మందిని అనంతపురంకు తీసుకొచ్చి ంది.ఈ రోజుకు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే విన్సెంట్ ఫెర్రర్ నేను 55 సంవత్సరాల క్రితం ఈ ప్రత్యేకమైన రోజున అనంతపురం ప్రాయాణం ప్రారంభి ంచాము.అతను ప్రజలలో మార్పును మరియు మంచి చేసే శక్తిని నమ్మినం దున అనంతపురం జిల్లాను ఎంచుకున్నారు. అనంతపురంలో మాతో చేరినం దుకు ధన్యా వాదములు మరియు మీకు శుభాక్షాంక్షలు అన్నారు. బుధవారం మధ్యహ్నం 12.30 గంటలకు బత్తలపల్లిలో జరిగిన వ కార్యక్రమాన్ని ఆర్డిటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచోఫెర్రర్,ఆర్డిటీ మహిళా సాదారక సెక్టర్ డైరెక్టర్ విశాల ఫెర్రర్,ఆర్డిటీ చైర్‌పర్సన్ తిప్పేస్వామి,ఆర్డిటి డైరెక్టర్ సాగర్ మూర్తి, శిర్రప్ప,రాజశేఖర్‌రెడ్డి, రఫిక్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్నెఫెర్రర్

అల్ట్రామారతాన్ బత్తలపల్లి చేరుకున్న దృశ్యం

బటన్ నొక్కుడే కానీ.. డబ్బులు పడటం లేదు

- ఇన్నిసార్లు జిల్లాకు వచ్చి ఏంటి ప్రయోజనం - పోలవరం నుంచిపేరూరు ప్రాజెక్టు వరకు నీ వైఫల్యంకనిపిస్తోంది - సొంత చెల్లెలు నీ గురించి చెబుతోంది.. ఒకసారి చూడు - సీఎం పర్యటనపై పరిటాల సునీత ఆగ్రహం - గేట్లు రిపేర్ చేయించలేని తోపు.. ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారు

రామగిరి, జనవరి 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిఉమ్మడి అనంతపురంజిల్లాకు ఇన్నిసార్లు వచ్చినా ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమీ లేదని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఆమె సీఎం జగన్ ఉరవకొండ పర్యటనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎప్పుడు వచ్చ